


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 01 ఏప్రిల్ 2024 9 పేజీలు




# వేసవికాలం వచ్చేసింది..
# జాగ్రత్తలు పాటించండి...!!



- వృద్ధులు, చిన్నారులు జాగ్రత్త..
- ఆకుకూరలు, నీటి లభ్యత ఫలాలు శ్రేయస్కరం

2 లో..

సూర్య కాల్వ శ్రీరాంపూర్

వేసవికాలం వచ్చే సింది భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు ఎండలు పెరగడంతో పగటి ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా పెరుగుతున్నాయి. వేసవికాలం ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు ఇలా ఉంటే రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతల ప్రభావం మరింత పెరిగేలా ఉంది. ఎండలు పెరగడంతో పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి.ఈ వేసవికాలంలో ఎక్కువ మంది వడ దెబ్బకి గురై వాంతులు, విరోచనాలతో నీరసించిపోయి ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటివి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే వేడిమి నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు



## ఆరు గ్యారెంటీల....అబద్ధాల పునాదులపై
## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది

**- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఆరు గ్యారెంటీల అబద్దాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని... ప్రజలను మాయచేసి మభ్యపెట్టిందని...కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి యువ చైతన్య సదస్సు అలుగునూర్‌లోని శ్రీ లక్ష్మీ నర్సింహా గార్డెన్‌లో జరుగగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ నీళ్లు,నిధులు, నియామకాల కోసమే 2001లో తెలంగాణ (మిగతా 2లో)





## రైతు కోసం
## జంగ్ సైరన్ మోగించిన "బండి"

- ఏప్రిల్ 2న కరీంనగర్ లో 'రైతు దీక్ష'
- నేడు కరీంనగర్ ఎంపీ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో వినతి పత్రం అందజేత
- రూ.2 లక్షల రుణమాఫీ, పంట నష్టపరిహారం, రూ.500 బోనస్ డిమాండ్ల పరిష్కారమే లక్ష్యం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రైతుల కోసం మరోమారు జంగ్ సైరన్ మోగించారు. అకాల (మిగతా 2లో)



ఫైల్ ఫొటో

## ఆస్తి పన్ను వసూళ్లలో
## రాష్ట్రంలోనే అగ్రగామిగా రాజన్న సిరిసిల్ల జిల్లా

సూర్య రాజన్న సిరిసిల్ల

2 లో..

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- 98.19 శాతం ఆస్తి పన్ను వసూలు



# వేసవికాలం వచ్చేసింది.. జాగ్రత్తలు పాటించండి...!!

**జాగ్రత్తలు అవసరం.**

వేసవి కాలంలో తప్పనిసరి ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.వేసవి కాలం వచ్చిందంటే చాలు చాలా మంది అనుకూలంగా ఉంటుందని ప్రయాణాలు ఎక్కువ చేస్తుంటారు. కొందరు అదే పనిగా ఎండ లో తిరుగుతూ వడదెబ్బకు గురవుతారు. కొన్నిసార్లు వడ దెబ్బ ప్రాణాలను సైతం తీస్తుంది. అందుకే ముందస్తుగా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుంది. ఈ వేసవికాలంలో కొన్ని జాగ్రత్తలు తీసు కోవడం వల్ల ఎండ తీవ్రత నుంచి బయటపడవచ్చు.వేడి చేసే మసాలాలు తగ్గించాలి.వేసవిలో సహజంగా ప్రతి ఒక్కరూ సుమారు రోజుకు 7-8 లీటర్ల నీరు తాగాలి. మట్టి కుండలోని చల్లటి నీరు త్రాగడం ఆరోగ్యకరం. నీరసంగా ఉంటే కొబ్బరి నీరు తాగడం నిమ్మకాయ నీళ్లు, పంచదార, ఉప్పు కలిపిన నీళ్లు తాగడం మంచిది. ఎండలో బయటకు వెళితే మాత్రం తప్పనిసరిగా గొడుగు తీసుకెళ్లాలి. దీనితో పాటు మంచినీళ్ల బాటిల్, తలకు టోపీ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. ఎండలో ప్రయాణించే వారు గొడుగు, హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలి. అలాగే ఆహారంలో తగినంత ఉప్పు, నీరు ఉండేలా చూసుకోవాలి. ఈ వేసవిలో శరీరం నుంచి ఎక్కువ నీరు బయటకు వెళుతుంది. దీని వలన త్వరగా నీరసం వస్తుంది. ఈ సమస్యను అధిగమిం చాలంటే ఎక్కువగా నీరు ఉన్న పదార్థాలను తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో విటమిన్లు సమృద్ధిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ వేసవిలో ఏది పడితే అది ఎక్కువ తీసుకోకూడదు. కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది.

**వృద్ధులు, చిన్నారులు పదిలం.**

ఈ వేసవిలో ఎండలు అధికంగా ఉన్న సమ యంలో ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు, వృద్ధులకు ఎండదెబ్బ తగిలే అవకాశం ఎక్కువ. వేసవిలో ఈ జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా ఈ వేసవిలో నూనె పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండటం మంచిది. ఇంటా బయట కూడా నూనెతో తయారవుతున్న పదార్థాలు తినడం పూర్తిగా తగ్గించడం శ్రేయస్కరం. వృద్ధులు, చిన్నారులు ముఖ్యంగా ఉదయము సాయంత్రం మాత్రమే బయటకు వెళ్లాలి.తరచూ తగినంత నీటిని తీసుకోవాలి. ఒంటరిగా కాకుండా ఇతరులతో బయటకు వెళ్లాలి.

**ఆకుకూరలు, నీటి లభ్యత పండ్లు తీసుకోవాలి.**

పోషక విలువలు ఉండే ఆకు కూరలను ఉదయం తేలికపాటి పదార్థాలను, నీటి లభ్యత ఎక్కువగా ఉన్న పండ్లు ఫలాలను తీసుకోవాలి. వేసవిలో కొందరు అదే పనిగా టీ, కాఫీ తాగుతుంటారు. ఇది మంచిది కాదు.వీటి స్థానంలో రాగి జావ చాలా మంచిది. నీరు ఉండే ఫలాలు కర్బూజా, పుచ్చకాయ, ఈత కాయలు,తాటి ముంజలను ఎక్కువగా తీసుకోవాలి. శీతల పానియాలకు బదులు కొబ్బరి నీరు, నిమ్మకాయ రసం తీసుకోవడం ఉత్తమం. మజ్జిగ అన్నం తీసుకోవడం అలాగే పలచని మజ్జిగలో నిమ్మరసం, ఉప్పు వేసుకొని తాగడం మంచిది. ఇది పిల్లలు, పెద్దల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఏసిలు, కూలర్లకు బదులు ఇంటి తెరలను వాడటం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు. అలాగే ఇంట్లో వాతావరణం చల్లగా ఉండేలా చూసుకోవాలి. కనీసం రోజుకు నాలుగు లీటర్ల మంచినీళ్లను తీసుకోవాలి. ఆహారంలో తగినంత ఉప్పు, నీరు ఉండాలి. ఎండలో బయటికి వెళ్లేవారు కళ్లద్దాలను అందుబాటులో ఉంచుకోవాలి.బయటకి వెళ్ళాలంటే సమయాన్ని ఎంచుకోవాలి. ఉదయం, సాయంత్రం వేళలో మాత్రమే బయటకు వెళ్లాలి. ఈ వేసవిలో ముఖ్యంగా పసి పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలి.

# రైతు కోసం జంగ్ సైరన్ మోగించిన "బండి"

(మొదటి పేజీ తరువాయి)

రైతు కోసం జంగ్ సైరన్ మోగించిన "బండి"

వర్షాలతో పంట నష్టపోయినా ఇప్పటి వరకు రైతులకు పరిహారం అందించకపోవడం, ప్రభుత్వ వైఫల్యంవల్ల సాగు నీరందక పంటలు ఎండిపోతున్నా పట్టించుకోకపోవడం%ూ% పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడం, ఎన్నికల్లో రైతులకిచ్చిన ఏ ఒక్క హామీలని ఇప్పటి వరకు అమలు చేయని నేపథ్యంలో 'రైతు దీక్ష' పేరుతో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా నేడు సోమవారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో అధికారులకు వినతి పత్రాలు అందజేయనున్నారు.ఏప్రిల్ 2న కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కేంద్రం వద్ద 'రైతు దీక్ష' చేయనున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఈ దీక్షలో బండి సంజయ్ కుమార్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకిచ్చిన హామీల అమలుతోపాటు యుద్ధ ప్రాతిపదికన నష్ట పరిహారం అందజేయాలని, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలనే ప్రధాన డిమాండ్లతో 'బండి' ఉద్యమ సైరన్ ను మోగించారు. దీంతోపాటు ఏప్రిల్ తొలి వారం నుండి వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేయించడంతోపాటు తాలు, తేమ పేరుతో వడ్ల తరుగు లేకుండా రైతుల నుండి పూర్తిస్థాయిలో వడ్లు కొనుగోలు చ్ఛేయించడమే లక్ష్యంగా బండి సంజయ్ కుమార్ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.. వడ్ల కల్లాల వద్ద రైతులు పడుతున్న బాధలను, తాలు, తేమ, తరుగు పేరుతో రైతులు ఏ విధంగా నష్టపోతున్నారనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసేందుకు అవసరమైతే వడ్ల కల్లాల దగ్గర బండి సంజయ్ బస చేయాలని యోచిస్తున్నారు. దీంతోపాటు వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రైతుల పక్షాన ఎల్లుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టే 'దీక్ష'కు అన్ని వర్గాలు మద్దతివ్వాలని కోరారు. రాష్టానికి అన్నం పెట్టే రైతులు తీవ్రమైన కష్టాల్లో ఉన్నారని వారికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రాజకీయాలను, సొంత ప్రయోజనాలను పక్కన పెట్టి ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ముఖ్యంగా రైతు సంఘాలు, ప్రజా సంఘాలతోపాటు రైతు క్షేమం కాంక్షించే ప్రతి ఒక్కరూ తన దీక్షకు సంఘీభావం తెలపాలని కోరారు. రైతులతోపాటు మహిళలు, వృద్దులు, విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలు కోసం సైతం అతి త్వరలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఈ మేరకు 2, 3 రోజుల్లో యాక్షన్ ప్లాన్ ను రూపొందించి వెల్లడిస్తామని పేర్కొన్నారు.

**రైతుల పక్షాన బీజేపీ ప్రధాన డిమాండ్లు**

- పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి.
- తక్షణమే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలి. ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలి.
- తాలు, తేమ, తరుగుతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.
- ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలి.
- రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి.
- మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకానక్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలి.
- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలి.
- సమగ్ర పంటల బీమాన అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలి.
- కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలి.

# ఆరు గ్యారెంటీల....అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమం పుట్టిందని, 14 ఏళ్ళు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదులపై కాళేశ్వరం, పాలమూరు -రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మాణం చేసి కోటి ఎకరా లకు సాగునీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కరెంటు కోతలు మొదల య్యాయని అన్నారు.2014 లో ఎంపీగా గెలిచిన తర్వాత కొత్తపల్లి నుంచి మనోహర బాద్ వరకు రైల్వే లైన్, కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారులు, వెయ్యి కోట్లతో కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు కేంద్రంలో 400ల సీట్లు వస్తున్నా యని ప్రధాని మోడీ అంటు న్నారు..అందులో బండి సంజయ్ లేకున్నా అయ్యేది ఏం లేదన్నారు. ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాని బండి సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు.పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినిపించాలంటే ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి. రామకృష్ణ రావు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ ద్యావ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, శ్రీనాథ్ గౌడ్, హరిబాబు, గంప వెంకన్న, మహిపాల్ రెడ్డి, మహిపాల్, శేఖర్ గౌడ్, రవిందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,రమేష్, భూపతిరెడ్డి, పాల్గొన్నారు.



# ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రంలోనే అగ్రగామిగా రాజన్న సిరిసిల్ల జిల్లా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గ్రామ పంచాయతీలలో ఆస్తి పన్ను వసూళ్ల అంశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని, దీనికి కృషి చేసిన పంచాయతీ శాఖ అధికారులు సిబ్బంది సహకరించిన ప్రజలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మార్చి 30 ,2024 నాటికి వసూలు చేసిన ఆస్తి పన్ను వివరాల నివేదిక ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీల పరిధిలో 7 కోట్ల 5 లక్షల రూపాయల ఆస్తి పను వసూలుకు గాను 6 కోట్ల 92 లక్షల రూపాయల వసూలు చేసి 98.19 శాతం ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగింది.రాష్ట్రంలోనే అత్యధిక శాతం ఆస్తిపన్ను వసూలు చేసిన జిల్లాగా రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానం లో ఉన్నదని, పెండింగ్ లో ఉన్న 13 లక్షల ఆస్తిపన్ను వసూలు చేయడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని, ఇదే స్ఫూర్తి రాబోయే సంవత్సరంలో సైతం చూపాలని , ప్రజలు సకాలంలో ఆస్తిపన్ను చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ఘనంగా సామూహిక కుంకుమ పూజలు

**-కొనసాగుతున్న పోచమ్మ బొడ్రాయి వేడుకలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో ఆదివారం సామూహిక కుంకుమ పూజలను గ్రామ మహిళలు ఘనంగా నిర్వహించారు. భూలక్ష్మి శ్రీలక్ష్మి సహిత గ్రామశిల ( బొడ్రాయి )మరియు మరియు పోచమ్మ కొలుపులో భాగంగా కుంకుమ పూజలను నిర్వహించారు. గ్రామంలోని సుమారు సుమారు 1000 మంది మహిళలు కుంకుమ పూజలో కూర్చొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేద పండితులు శేషం సురేష్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించడం జరిగింది. భక్తులు పూజలు నిర్వహించి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఈనెల 4 తేదీన పోచమ్మ కొలుపుతో వేడుకలు ముగియనున్నాయి. కాగా ఈ వేడుకలకు గ్రామ ప్రజలంతా హాజరయ్యారు. కుంకుమ పూజలో తమ తమ కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు హాజరయ్యారు.

# ఘనంగా నాగుల మల్లన్న పట్నాలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని అందుగుల పల్లి నాగుల మల్లన్న ఆలయం లో ఆదివారం పట్నాలు, బోనాలు అంగరంగ వైభవం గా నిర్వహించారు. శ్రీ నాగుల మల్లికార్జున స్వామి యాదవ సంఘం అధ్యక్షులు కారే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయం లో ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించారు, మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల్లా తో ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించారు .ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణ రావు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్య్ర కమం నిర్వహించారు.ఈ కార్య క్రమం లో కమిటీ సభ్యులు పెగడ రాములు, కొమురయ్య, దాడి రమేష్, కొయ్యడ మల్లయ్య, కొయ్యడ కుమార స్వామి, కొయ్యడ చందు, కారే రాజ్ కుమార్, పోలేవెన కుమార్, మల్లేష్, రాజయ్య, సది, శిలారపు మొండయ్య, మర్రి కుమార్, కొయ్యడ అంజి బాబు, తో పాటు ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు బొక్కల సంతోష్, సిద్ద గట్టయ్య, నాయకులు పాల్గొన్నారు.

# అమెరికాకు వెళ్లిన ఏపీఎ జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**

అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు ఆదివారం అమెరికాకు వెళ్లారు. సొంత పనులపై నెల రోజులు దీర్ఘకాలిక సెలవు పెట్టి అమెరికాకు వెళ్లారు. ఈయన స్థానంలో ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర్ రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.



# నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి

## - సిపిఎం

**సూర్య, హుజురాబాద్**

సాగునీటికి తీవ్ర కొరత ఉందని, దీంతో రైతులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వరి పంటకు నీళ్లు అందక వేలాది ఎకరాలు ఎండిపోయాయని, ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరి పంటలు ఎండకుండా చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. పెట్టుబడి సాయం కోసం ప్రవేశపెట్టిన రైతుబంధు రబీ సీజన్ కు ఇంకా రైతుల అకౌంట్ లో జమ కాలేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అమలు చేయాలని అన్నారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు డబ్బులు జమ చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు వివిధ రకాల డిక్లరేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలు అమలు చేయాలని డిమాండ్



చేశారు. 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీకి వెంటనే నిధులు కేటాయింపు చేసి మాఫీ చేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్స్ ను రెగ్యులర్ చేయాలన్నారు. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు వెంటనే చెక్కులు అందజేయాలని కోరారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, కూలీలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని అన్నారు. 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడు లుగా చేసి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిందని అన్నారు. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయకుండా, పంటలకు మద్దతు ధరలు చట్టం చేయకుండా రైతు ఉద్యమాలను అణచివేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఢిల్లీ నడిబొడ్డున రైతులు సాగించిన పోరాటం మరువలేనిదని, ఆ పోరాటానికి తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని, రైతుల డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయలేదని అన్నారు. మళ్ళీ రైతులు పోరు బాట పడితే పోలీస్, పారా మిలటరీలతో విచక్షణారహితంగా బాష్ప వాయు గోళాలు, లాఠీ ఛార్జ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని ప్రభుత్వం ప్రభుత్వ రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఈడి, ఐటి లాంటి సంస్థలను తమ జేబు సంస్థలుగా వాడుకుంటుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులను, పార్టీలను టార్గెట్ గా చేసుకొని దాడులు చేయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ ఒకటి నుండి 15 వరకు నిరసన కార్యక్రమాలు జరుగుతాయని, ఆ నిరసనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఓడించాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జోన్ కార్యదర్శి వెలమారెడ్డి రాజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, జోన్ కమిటీ సభ్యులు గుండేటి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ప్రధాని మోడీ అవసరం

## - బిజెవైఎం

**సూర్య, హుజురాబాద్**

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రధాని మోడీ అవసరాన్ని గుర్తించి బిజెపికి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని బిజెవైఎం రాష్ట్ర నాయకులు సింగిరాల రామరాజు అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు విశ్వసించే పరిస్థితుల్లో లేరన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రజల కోసం పోరాటం చేసే నాయకుడని అన్నారు. పార్లమెంట్ పరిధిలో వేల కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎంపీ బండి సంజయ్ కుమార్ దేనన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవుట్ డేటెడ్ పార్టీగా మారిందని, కాంగ్రెస్ పార్టీ కి అభ్యర్థి ఎవరో నిర్ణయించుకోలేని పరిస్థితిలో ఉందన్నారు. అలాంటి పార్టీలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు నల్లేరుపై నడకేనన్నారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా గోస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మట్టేల తిరుపతిలను ఆదివారం ఎమ్మెఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, అధ్యక్షుడు ఆడెపు సురేందర్, ప్రధాన కార్యదర్శి రొంటాల సుమన్, సీనియర్ జర్నలిస్ట్ కేసరి మధుకర్ రావు, గోస్కుల లింగయ్య, మట్టేడ ప్రకాష్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, వేల్పుల ప్రభాకర్, కనకం వెంకటస్వామి, బత్తుల రాజలింగం, బొడ్డు ఐలయ్య, ఎర్ర రాజు, వేల్పుల ప్రభాకర్, గడప రాజు, దాట్ల ప్రభాకర్, మేకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది...

**సూర్య, చిగురు మామిడి..**

చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ఉపాధ్యాయులు దోమ లింగారెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంను వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపిపి కొత్త వినీతారెడ్డి,జెడ్పిటిసి రవీందర్ లు మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను ఒక ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషిచేసి పదవి విరమణ పొందడం సంతోషదగ్గ విషయం అన్నారు.పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజసేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు.35సంవత్సరాలలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా లింగారెడ్డి తీర్చిదిద్దారని గుర్తు చేశారు.ఉద్యోగ విరమణ పొందిన లింగారెడ్డి శకుంతల దంపతులు మాట్లాడుతూ 1988నుండి 2024వరకు మైసంపల్లి,బత్తులపెల్లి,కొత్తపల్లి, గౌరవెల్లి, పొట్లపల్లి,గంభీరావుపేట చిగురుమామిడి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తించానని తనకు సహకరించిన అందరికీ లింగారెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం దోమ లింగారెడ్డి శకుంతల దంపతులను శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి కుమారులు స్పందన్ రెడ్డి,అనురూత్ రెడ్డి, కుటుంబ సభ్యులు తిరుపతి రెడ్డి,వాసుదేవ రెడ్డి,మారుతి రెడ్డి,నాయకులు చిట్టుమల్ల శ్రీనివాస్,చిట్టుమల్ల రవీందర్,దాసరి ప్రవీణ్ కుమార్ నేత,దూలిమిట్ట నరసింహారెడ్డి,పన్యాల నాగిరెడ్డి, పన్యాల శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు పన్యాల మధుసూదన్ రెడ్డి,దుబ్బాక బాల్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,ముద్రకోల మురళి, సిఆర్పి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ పూల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో కాంగ్రెస్ నాయకుడు యండి సలీమ్ నిర్మించిన అమిర స్విమ్మింగ్ పూల్ ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ యువతకు పిల్లలకు స్విమ్మింగ్ నేర్చుకోవడానికి ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ ను ఉపయోగించుకోవాలని చేసుకోవాలని కోరారు సలీం అభినందించారు కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్స్ దయ్యాల శ్రీనివాస్ , భోగం సుగుణ భోగం వెంకటేష్,కనుబోజుల వెంకన్న, యండి జామిర్, ఎగ్గని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జగ్గయ్యపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

## - చిరుతల రామాయణం ఒక మహా దృశ్యరూపం

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. చిరుతల రామాయణం తెలంగాణ ప్రాంతంలో చాలా వ్యాప్తిలో ఉంది. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో చిరుతల రామాయణం అతి ప్రాచీన కళారూపం. పల్లెల్లోని యువకులు, కళా అభిమానులు కలిసి ఒక గురువును నియమించుకుని చిరుతల రామాయణాన్ని నేర్చుకుంటారు. అలాంటి కళారూపాన్ని జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలో ఏప్రిల్ 3వ తారీఖు నుండి 7వ తారీఖు వరకు ప్రదర్శిస్తున్నట్లు రామాయణ కళాకారులు తెలిపారు. రామాయణ కళాకారుడు, కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సంస్థల సమైక్య జిల్లా ఉపాధ్యక్షుడు బొల్ల కొమురయ్య, శంకరపట్నం మండల అధ్యక్షుడు పడాల సత్యనారాయణ గురువుల చేత రామాయణ మహా కావ్యాన్ని జగ్గయ్యపల్లి కళాకారులు నేర్చుకున్నట్లు తెలిపారు. రామాయణంలో భాగంగా ఈ నెల 13 తారీఖున గరుడ( మందిరం) కార్యక్రమంతో ప్రారంభమై, ఆదివారం గ్రామ దేవతలైన పోచమ్మ, ఇతర దేవతలకు బోనాలు సమర్పించారు. గ్రామంతో పాటు, రామాయణం వేసే కళాకారులను చల్లగా దీవించమని వేడుకొన్నారు. ఈ సందర్భంగా రామాయణ కళాకారులు ప్రదర్శించే చిరుతల రామాయణం చూపర్లను ఆకట్టుకుంది. గ్రామంలో బోనాల సందర్భంగా పండుగ వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో చిరుతల రామాయణ కళాకారులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ఈస్టర్ పండుగ వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని పలు చర్చిల్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని సిఎస్ఐ, బేతెస్తా పెంతకోస్ట్, కల్వరి ప్రొటెస్టెంట్ తదితర చర్చిల్లో ఈస్టర్ పండుగ పురస్కరించుకొని పాస్టర్లు ఈస్టర్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రత్యేక ప్రార్థనలు చేసి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ చంద్ర, పల్లుల సతీష్ కుమార్, పాస్టర్లు నవీన్, వినయ్, డేవిడ్, నెల్సన్, విల్సన్, సొల్లు బాబు, ప్రియాంక శరత్, రోహన్, గూడెపు రవీందర్, అల్లేపు ఎలియా, డేవిడ్ రాజ్, ప్రతాప్, సంపత్, దుబాసి బాబు, సుకన్య, యేముల పుష్పలత, సుశీల, లలిత, సుమాంజలి, సునిత, సుమలత, సురేఖ, కనకలక్ష్మీ, రవళి, విష్ణువర్ధన్, కిరణ్, తేజ్ తదితరులు పాల్గొన్నారు.



# 1980 - 81 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## - అప్పటి పాఠశాల పూర్వ విద్యార్థి.. ఇప్పుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు..

**సూర్య, జమ్మికుంట రూరల్**

1980 – 81 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 1980 – 81 బ్యాచ్ పదవ తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనంలో అదే బ్యాచ్ పూర్వ విద్యార్థి ప్రస్తుతం అదే ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోరపల్లి ప్రధానోపాధ్యాయుడుగా మిడిదొడ్డి సమ్మయ్య విధులు నిర్వహిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో ఏఎస్ఐ విజేందర్ రావు, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రాజ గోపాల్, కార్యక్రమ నిర్వాహకుడు, పూర్వ విద్యార్థి టంగుటూరి రాజయ్య తో పాటు పూర్వ విద్యార్థులు సతి సమేతంగా పాల్గొని ఒకరినొకరు ఆత్మీయత పంచుకొని ఆనాటి గురువులు కృష్ణమూర్తి, రాజిరెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎండి. మహబూబా (90) అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబాన్ని తెలంగాణ ముదిరాజ్ జెఏసి జిల్లా ఉపాధ్యక్షులు, ముదిరాజ్ కవి, గాయకులు గోనెల సమ్మన్న పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులు షాబొద్దీన్, మైనార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు ఎండి. రసూల్ లకు 50 కిలోల బియ్యం అందజేశారు. అలాగే శనిగరం సమ్మయ్య కు రెండు 25 కిలోల బియ్యం ను మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, గోనెల సమ్మన్న లు అందించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ గ్రంథాలయం శాఖ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్, కాంగ్రెస్ యువ నాయకులు పల్లెర్ల కిరణ్, రాయణవేణి సాగర్, గంధం లక్ష్మణ్, హుస్సేన్ లు పాల్గొన్నారు.



# మూడేళ్ళ తర్వాత ఉద్యోగ విరమణలు !

## - ఉమ్మడి జిల్లాల్లో 1653 మంది

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వ ఉద్యోగంలో దశాబ్దాల పాటు సేవలందించిన 61 ఏళ్ల పెంపుతో ఆదివారం ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తమ అసోసియేషన్ తరపున ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కు చెంది వివిధ జిల్లాల్లో,జిల్లాలో ఉద్యోగ విరమణ పొందుతున్న 12 మందిని సన్మానించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ళ కిందట 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు ఉద్యోగ విరమణ వయసు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుందన్నారు.అప్పట్లో కొందరు వ్యతిరేకించినా, ఇంకొందరు స్వాగతించారన్నారు.దీనితో 2021 మార్చి 31 నాటికి 58 ఏళ్ళు పూర్తయిన వారంతా అప్పుడు విధులకు దూరం అవకుండా అప్పటివరకు తాము చేసిన ఉద్యోగాల్లో కొనసాగారన్నారు. ఇక నుంచి 31 మార్చి 2024 నుంచి ఉద్యోగులు రాష్ట్రంలో మూడేళ్ల సర్వీస్ పొడిగించిన ఉద్యోగులు పెన్షనర్లుగా మారనున్నారన్నారు. రాష్ట్రమంతటా అన్ని శాఖల్లో కలిపి మూడేళ్ల సర్వీస్ పొడిగింపబడిన ఉద్యోగుల సంఖ్య 26,133 మంది ఉంటారని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు.ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 336 మంది ఉద్యోగులు 31 మార్చి 2024 న పదవీవిరమణ పొందనున్నారని అన్నారు. కరీంనగర్,జగిత్యాల,పెద్ద పల్లి,రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో కలిపి 31 డిసెంబర్ 2024 వరకు 1653 మంది ఉంటారని చెప్పారు. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఆదివారం దాదాపుగా 200 మంది ఉద్యోగ విరమణ పొందుతున్నారన్నారు. రెవెన్యూ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా 31 డిసెంబర్ 2024 వరకు 55 మంది తహశీల్దార్లు ,పోలీసు శాఖ లో 2024 మార్చి 31 న 29 మంది పోలీసు అధికారులు రిటైర్మెంట్ కానున్నారని, రిటైర్మెంట్ అవుతున్న అధికారులకు, ఉద్యోగులకు తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో అండగా ఉంటామన్నారు. రిటైర్మెంట్ ప్రయోజనాలు చెల్లింపు విషయంలో కొందరు ఊహాగానాలతో చేస్తున్న విమర్శలను హరి ఆశోక్ కుమార్ ఖండించారు.ప్రస్తుత కొత్త ప్రభుత్వం పై తమ అసోసియేషన్ తరపున విశ్వసనీయత వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాకు చెందిన తహశీల్దార్ ఎం.రాజేందర్ నిజామా బాద్ జిల్లా డిచ్ పల్లి మండల తహసీల్దార్ గా రిటైర్మెంట్ అవుతున్న సందర్భంగా తమ అసోసియేషన్ సభ్యత్వమిస్తు , స్వాగతిస్తూ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ,మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాదర్,రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,మల్యాల్ అధ్యక్షుడు రెవెన్యూ యాకూబ్, నాయకులు మధుసూదన్ రావు, ,నారాయణ, దేవేందర్ రావు,వెంకట్ రెడ్డి, ప్రసాద్, నర్సయ్య,హనుమాండ్లు,రాజ్ మోహన్, సైఫోద్దీన్ దిండిగాల విట్టల్, కె.గంగారెడ్డి,వన మాల సత్యనారాయణ,శంకర్,,మనోహర్,సయ్యద్ యూసుఫ్,ఎం.డి.ఎక్బాల్,,విజయలక్ష్మి,కమల,గంగమ్మ, వివిధ మండలాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ

## –పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల మునిసిపల్ 3వ వార్డుకౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ పార్టీ సీనియర్ నాయకులు హమీద్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కొంతం రాజం సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ లో చేరగా కోరుట్ల నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రె టా అధ్యక్షునిగా రవిశంకర్

**సూర్య- కోరుట్ల**

తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్, టీచర్స్ అసోసియేషన్ కోరుట్ల శాఖ అధ్యక్షునిగా ఎన్ రవి శంకర్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షునిగా మేడి కిషన్, ప్రధాన కార్యదర్శిగా వై రాజేశ్వరరావు ,ఆర్థిక కార్యదర్శిగా కాంతారావు, ఉపాధ్యక్షుడిగా నరసయ్య, వెంకటేశ్వర్లు ,అదనపు కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి రాంచంద్రం, ఎమ్మే వాహబ్ ,ఆర్గనైజర్ కార్యదర్శులు గా రాజేంద్రప్రసాద్ ,వేణుగోపాల్, నాగరాజు, అక్బర్ వాలి, మూర్తి, మురళి ,రవీందర్, ఆంజనేయులు ,రుద్ర మాణిక్యములు ఎన్నికైనట్లు వారు తెలిపారు.



# తెలంగాణ జాతిరత్నం జువ్వాడి రత్నాకర్ రావు

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య -కోరుట్ల**

దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ఒక నియోజకవర్గానికి పరిమితమైన నాయకుడు కాదని యావత్ తెలంగాణ రాష్ట్రానికె రత్నం లాంటివాడని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహానేత దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ఛాయాచిత్రాన్ని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని అన్నారు. వారి సిద్ధాంతాలు నేటికీ అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుచు తమ తండ్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించారని వారి ఆశయ సాధన కోసం తాము అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఎం ఏ నయిం ,మ్యాకల నర్సయ్య , ఎంబేరి సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం బి సి సెల్ అధ్యక్షులు బుస రాజేశ్వర్ , ఇంద్రాల హరీష్ ,తేలు రాజ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెదలు సత్యనారాయణ, కట్కమ్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



# లోకానికే మహోదయం క్రీస్తు పునరుత్థానం

## - జగిత్యాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**సూర్య జగిత్యాల**

లోకానికే మహోదయం యేసు క్రీస్తు పునరుత్థానం అని జగిత్యాల సిఎస్ఐ వెస్లీ చర్చ్ ఫాదర్ జీవరత్నం అన్నారు. ఆదివారం ఈస్టర్ వేడుకలను పురస్కరించుకుని జగిత్యాల జిల్లాలోని వివిధ క్రైస్తవ దేవాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ సిఎస్ఐ వెస్లీ చర్చితో పాటు, హెబ్రోన్, ధరూరు క్యాంపు, గోవింద్ పల్లి, బీట్ బజార్ చర్చీలలొ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ లోని సిఎస్ఐ వెస్లీ చర్చ్ లో చర్చి ఫాదర్ జీవరత్నం ప్రత్యేక ఈస్టర్ శుభ సందేశంను అందించారు. యేసు పునరుత్థానమే సర్వ లోకానికి శుభ వర్తమానం అని ప్రత్యేక సందేశాన్ని అందించారు. కాగా క్రైస్తవ అలయాలను వివిధ పూలతో అలంకరించారు. పలు చర్చిలలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొనగా, మహిళలు, యూత్ మెంబర్స్ ప్రత్యేక ఈస్టర్ భక్తిగీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో చర్చి సంఘ పెద్దలు, నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈస్టర్ వేడుకల సందర్భంగా పలువురు జిల్లాలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులు జిల్లాలోని క్రైస్తవులు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.



# జీవన్ రెడ్డిపై అరవింద్ తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

## - టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి

**2 సూర్య జగిత్యాల**

రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ ఎలాంటి మచ్చ లేకుండా ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై ఎంపి ధర్మపురి అరవింద్ తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. బిజెపి ఎంపీ అభ్యర్థి అరవింద్ సంచలనాల కోసమే మతి భ్రమించి రోహింగ్యా , బంగ్లాదేశ్ పేరుతో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా పిచ్చి పిచ్చిగా కామెంట్స్ చేస్తున్నారనీ , రాజకీయ జీవితంలో హుందాగా వ్యవహరించి తన చిల్లర మాటలను మానుకోవాలని హితవు పలికారు. ఎఐసిసి అధిష్టానం నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని ప్రకటించడంతో తన ఓటమిని ముందే గ్రహించి ధర్మపురి అరవింద్ మతి భ్రమించి తన చిల్లర మాటలతో జీవన్ రెడ్డిపై రెచ్చగొట్టే విధంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారనీ విమర్శించారు . గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో 5 రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని బాండ్ పేపర్ తో ప్రజలను మోసం చేసిన అరవింద్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ చేత ప్రకటించిన పసుపు బోర్డు మంజూరు ఇంకా గేజిట్ పేపర్లకే పరిమితం చేసి ఏర్పాటు



ప్రక్రియను ఆరు నెలలు కావస్తున్నప్పటికీ పసుపు బోర్డును ప్రారంభించడంలో తీవ్ర జాప్యం చేస్తూ రైతులను మభ్య పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారనీ ఆరోపించారు . ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ధర్మపురి అరవింద్ చెప్పే అబద్ధాలను , కల్లబొల్లి మాటలను నమ్మకుండా కోరుట్ల నియోజకవర్గ ప్రజలు తిప్పికొట్టి ఓడించారనీ , గత ఐదేళ్లలో ఎంపిగా ధర్మపురి అరవింద్ చేసిన అభివృద్ధి శూన్యమనీ , వచ్చే నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ధర్మపురి అరవింద్ కు ఓటమి తప్పదనీ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ తెలిపారు.

# బైబిల్ మానవాళికి బ్రతుకు బాటను నేర్పిస్తుంది

**- ఈస్టర్ వేడుకల్లో పాస్టర్ పెండ్రు ప్రసన్న కుమార్**

**సూర్య మంథని**

పరిశుద్ధ గ్రంథం బైబిల్ మానవాళికి బ్రతుకు బాటను నేర్పిస్తుందని పాస్టర్ పెండ్రు ప్రసన్న కుమార్ అన్నారు. ఆదివారం ఈస్టర్పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని సీయోను ప్రార్థన మందిరంలో యేసు క్రీస్తు పునరుత్థానం గురించి వాఖ్యోపదేశం చేశారు. యేసుక్రీస్తును సిలువ వేసిన తరువాత మూడవ రోజు ఆదివారం సమాదిలో నుండి లేవడం చరిత్మక ఘట్టమ న్నారు. పాపక్షమాపణ కోసమే యేసుక్రీస్తు సిలువ మరణం పొందాడని ఆయన పేర్కొన్నారు. యేసు అంటేనే ప్రేమ అని, ప్రేమ అంటే యేసు అని ఆయనను



కొనియాడారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు యేసుక్రీస్తు అనుసరించిన నిన్ను వలే నీ పొరుగువాన్ని ప్రేమించు అనే బోదనలు ప్రతి ఒక్క మానవులందరూ అనుసరించదగినవన్నారు. యేసుక్రీస్తును సిలువకు వేసిన బటులను సైతం ఆయన క్షమించాడని అలాంటి త్యాగమూర్తిని స్మరించుకోవడం శ్రేయస్కరమన్నారు. ప్రతీ రోజు బైబిలు చదవడం ద్వారా సమాజంలో మనం ఎలా బ్రతుకాలో నేర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవరెండ్ వల్లూరి ప్రభాకర్, దూడ మహేష్, ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా జనరల్ సెక్రెటరీ అంకరి కుమార్, మంథని ప్రసాద్, అందే రమేష్, దాసరి సదానందం, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత భక్తిశ్రద్ధలతో హెూమాలు, అభిషేకాలు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మి గణపతి సుబ్రహ్మణ్యేశ్వర, సీతారామచంద్ర లక్ష్మణ్ నాగేంద్ర స్వామి, నవగ్రహ, పార్వతి పరమేశ్వర దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు భక్తులు సామూహిక హెూమ కార్యక్రమాలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. సాయంత్రం సువాసిని కుంకుమ పూజ, దాన్యాధివాసము, పుష్పాదివాసం ,పలాదివాసం,మంగళ హారతి, మంత్రపుష్పం గ్రామ పురోహితులు నిట్టూరి సతీష్ శర్మ తో పాటు వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోల్లమల్ల కౌసల్య శంకర్ ,మాజీ సర్పంచులు తులా మనోహర్ రావు, గోనె శ్యామ్, ముద్దసాని స్వరూప రాజయ్య, కోమల మల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు దోమ్మటి రవి, జంగా ప్రభాకర్ రెడ్డి, ముద్దసాని సమ్మయ్య, దోమ్మటి భాస్కర్, గాదర్ల వెంకటేష్, అలుగువెల్లి సంపత్ రెడ్డి, సంఘని శ్రీనివాస్ ,ముద్దసాని రాజేశం, బొల్లోజుల రవీందర్, గాదర్ల రవి, అట్టపెల్లి నరేష్, గాజర్ల రాకేష్ ,బుర్ర హరీష్, పోగుల గణేష్, ముస్కు శివ, దోమ్మటి రాకేష్, కోమాల అరవింద్, గాజుల రాజు, కట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన ముదిరాజ్ సంఘ నాయకులు

**సూర్య మంథని 01**

తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ముదిరాజు సంఘం నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఆదివారం హైదరాబాదులో మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును మంథని మున్సిపల్ కు చెందిన బోయిన్ పేట ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, జాతీయ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఎన్నికైన మంత్రిని ఘనంగా శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మంథని టౌన్ అధ్యక్షుడు పోలు శివ, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులు గూండా రాజు, భయ్య లింగయ్య, నరేడ్ల కిరణ్, నడిపి రాజయ్య, అట్టెం రాజయ్ తదితరులు పాల్గొన్నారు.





## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిని సన్మానించిన ముదిరాజ్ కులస్తులు..

**సూర్య పెద్దపల్లి**

పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కొలిపాక నర్సయ్యను పెద్దపల్లి పట్టణ ముదిరాజ్ కులస్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. జిల్లాకేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి దేవాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో కొలిపాక నర్సయ్యతోపాటు 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాసును శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ, మత్స్య పారిశ్రామిక కార్మికులు, ముదిరాజు సమాజం ఏకతాటిపై నిలిచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు దన్యవాదములు తెలిపారు. తనకోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటానని భరోస కల్పించారు. ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలను ప్రతి ఒక్కరికి అందేటట్లు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, పట్టణ ముదిరాజ్ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ ఫీజుల పేరుతో దోపిడీ..

**-ఉద్యమం తప్పదన్న విభాగ్ కన్వీనర్ అజయ్..**

**సూర్య పెద్దపల్లి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ కళాశాలల యాజమాన్యాలు చేస్తున్న అడ్మిషన్ల దందాపై వెంటనే చర్యలు చేపట్టాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విభాగ్ కన్వీనర్ అజయ్ సంబందిత ఇంటరు బోర్డు అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో విలేకరులతో అజయ్ మాట్లాడుతూ, నూతన విద్యా సంవత్సరానికి మరో రెండున్నర నెలలు సమయం ఉన్నప్పటికి, కొన్ని ప్రముఖ విద్యాసంస్థలు ఇప్పటికే 90శాతం అడ్మిషన్ల పూర్తిచేశాయని తెలిపారు. కేవలం అడ్మిషన్ ఫీజు పేరుతో రూ.20వేల వరకు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ కళాశాలల్లో పెద్ద ఎత్తున దందా నడుస్తున్నప్పటికీ ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, పైగా కళాశాల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఇంటర్ బోర్డు అధికారులు విద్యార్థుల కోసం కాకుండా, కళాశాలల యాజమాన్యాల చేతుల్లో కీలుబొమ్మలా మారిపోయారని అజయ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకే బ్రాండ్ పేరుతో వందలాది కలశాలలు పెట్టి, విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ రూ.లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా బోర్డు అధికారులు స్పందించి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న ఇంటర్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది నుండి ఆన్లైన్ ప్రక్రియ ద్వారా అడ్మిషన్లు చేపట్టాలని అజయ్ స్పష్టం చేశారు. లేనిపక్షంలో ఏబివిపి ఆధ్వర్యంలో ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

## విద్యుత్ షాక్ తో మహిళ మృతి

**సూర్య మంథని**



మంథని మండలం విలోచవరం గ్రామంలో ఆదివారం ఉదయం విద్యుత్ షాక్ తో బోగిరి లక్ష్మి (45) అనే మహిళ మృతి చెందారు. మంథని మండలం పోతారం గ్రామానికి చెందిన లక్ష్మీ బంధువుల వివాహానికి విలోచవరం గ్రామానికి వచ్చి ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో మహారాష్ట్ర ఇనుప కూలర్ ఒక ప్రక్క నుంచి ఇంకొక ప్రక్కకు జరుపుతుండగా ఈ షాక్ తగిలినట్టు తెలుస్తుంది. వేసవి కాలం కావడంతో కూలర్లు, ఏసీ కనెక్షన్లు ఉన్నవారు తప్పనిసరిగా ఎర్త్ కనెక్షన్ ఇచ్చుకోవాలని విద్యుత్ అధికారులు తెలిపారు. ఆమె సోదరుడు బోగిరి లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మంథని ఎస్సై ఏ వెంకటకృష్ణ తెలిపారు.



## ఆదివారం కూడా విధుల్లో విద్యుత్ అధికారులు

**- ఆర్థిక వార్షిక ముగింపు లెక్కల్లో తల మునకలైన విద్యుత్ సిబ్బంది**

**సూర్య మంథని**

ఆదివారం రోజు సెలవు దినమైన కూడా మంథని విద్యుత్ కార్యాలయంలోని సిబ్బంది విధులు నిర్వహిస్తుండడం గమనార్హం. కరెంట్ బిల్లు కట్టడానికి వచ్చే వారి సౌకర్యార్థం ఆదివారం కూడా ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు బిల్ కలెక్టర్ ఒకరు మాత్రమే విధులు నిర్వహిస్తారు. కానీ ఆర్థిక వార్షిక ముగింపు, ఇయర్ ఎండింగ్ మార్చ్ 31 కావడంతో విద్యుత్ సిబ్బంది మొత్తం విధుల్లో తలమునకలు కావడం వారి విధి నిర్వహణ కు దర్పణం పడుతుంది. మంథనిలో ఏఈ మల్లయ్య విద్యుత్ వినియోగదారులకు ఎల్లవేళలా, అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ పట్టణంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

## మృతుని కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కొత్త గాండ్ల వెంకటేష్ ఇటీవల మృతిచెందగా తల్లి అమృతమ్మకు కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, లయన్ సభ్యుల లయన్ కోలేటి మారుతి, ఇనగంటి భాస్కరరావుల సహాయంతో 50 కిలోల బియ్యంతో పాటు కొంత నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ , లయన్ క్లబ్ సభ్యులు జబ్బర్ ఖాన్ లతో పాటు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ లో పోచమ్మ బోనాలు ..!

**సూర్య, సెంటినరీ కాలనీ**

మండల కేంద్రమైన కమాన్ పూర్ లో రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో భాగంగా నాలుగోవ రోజు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆది వారం అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఇంటింటి నుండి మహిళలు నెత్తిన బోనాలతో డప్పు చప్పుళ్ళు , డీ జే సౌండ్ పాటల మధ్య మహిళల నృత్యాలు, యువకుల తీన్మార్ స్టెప్పుల మధ్య దూమ్ ధామ్ లో మధ్య హుషార్ గా పోచమ్మ బోనాల వేడుక వైభవంగా కొనసాగింది. ఈ పోచమ్మ బోనాల ఉత్సవ వేడుకల్లో గౌడ కులస్తులు, కుల భాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉత్సాహంగా జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలు...

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎస్పి శివం ఉపాధ్యాయ

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**
జగిత్యాల జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయం దేవాలయ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన పోటీలలో దాదాపు రెండు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ఆల్ కేటగిరిస్ లో జరిగిన పోటీలలో బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. జిల్లాస్థాయి పోటీలలో పాల్గొని మెడల్ సాధించిన విజేతలకు వనపర్తి జిల్లాలో జరిగే పోటీలలో పాల్గొనేందుకు అవకాశం లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగిత్యాల ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సవాళ్లను అధిగమించాలంటే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు శారీరక దృఢత్వాన్ని అందించడం ద్వారా వారి మానసిక అభివృద్ధి సాధ్యపడుతుందని ,నిర్వాహకులు పిల్లలకు ఇచ్చే ఈ శిక్షణను నిరంతరం కొనసాగించి వారి భవిష్యత్తు పునాది వేయాలని కోరారు. పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ స్థాయి పథకాలను నిర్వాహకులు అందించారు. కార్యక్రమంలో జగిత్యాల కిక్ బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ మంచాల కృష్ణ అధ్యక్షుడు మోర సుమన్, టీవీ సూర్యం అసోసియేషన్ ప్రెసిడెంట్ కోచ్ సి.రామాంజనేయులు, మార్షల్ ఆర్ట్స్ పై ఆసక్తి ఉన్న అనేకమంది విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.





# అంబేద్కర్ సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

**సూర్య, చొప్పదండి**





చొప్పదండి మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా కదారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి గా కళ్లేపల్లి అరవింద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చొప్పదండి పట్టణం లోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో గొలిపెల్లి మోహన్ అధ్యక్షతన అధ్యక్ష, కార్యదర్శి ఎన్నిక కోసం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సభ్యులందరి సమక్షంలో కదారి గంగరాజు అధ్యక్షులుగా, కల్లేపల్లి అరవింద్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జి.మోహన్, జి రాజమల్లయ్య, ఎస్ అంజయ్య, కె రత్నం, ఎస్ శ్రీనివాస్, కె కనకయ్య కే రాజలింగం, కే శంకరయ్య, కే శ్రీనివాస్, కే చంద్రయ్య, , టి రత్నం, పి శ్రీనివాసు, ఎస్ సునిల్ ప్రశాంత్, హరీష్, చింటూ, మండల పరిధిలోని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్మిషన్ల దందాపై చర్యలు చేపట్టాలి

## - ఏబివిపి రాష్ట్ర నాయకులు అజయ్

**సూర్య - సుల్తానాబాద్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ కళాశాలలు చేస్తున్న అడ్మిషన్ల దందా పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఏబివిపి విభాగ్ కన్వీనర్ అజయ్ అన్నారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సరానికి మరో రెండున్నర నెలలు సమయం ఉన్నప్పటికి పేరొందిన కొన్ని విద్యాసంస్థలు ఇప్పటికే 90 శాతానికి పైగా అడ్మిషన్ల ను పూర్తిచేసి, అడ్మిషన్ ఫీజ 20 వేల రూపాయల వరకు వసూలు చేసారని ఆరోపించారు. అక్రమంగా అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తున్న కళాశాలలపై ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కళాశాలకు వత్తాసు పలకడం శోచనీయమని అన్నారు. .ఇంటర్ బోర్డ్ అధికారులు విద్యార్థుల కోసం కాకుండా , కళాశాలల చేతుల్లో కీలుబొమ్మలా మారిపోయారని దుయ్యబట్టారు. ఒకే విద్యా సంస్థ పేరుతో పలు కళాశాలలు పెట్టి విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల్లో ఫిజులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అక్రమ అడ్మిషన్ లను తీసుకున్న ఇంటర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, ఆన్లైన్ ప్రక్రియ ద్వారా అడ్మిషన్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్

**సూర్య- కోరుట్ల**
జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, యూసుఫ్ నగర్ ఎంపీటీసీ గుగ్గిళ్ళ ప్రియాంక ఆదివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు సమక్షంలో పార్టీలో చేరగా వారిని కాంగ్రెస్ పార్టీలోకి నరసింగరావు ఆహ్వానించారు. ఈ సందర్భంగాగుగ్గిళ్ల ప్రియాంక మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీలు అమలు చేయడం వంటి పథకాలకు ఆకర్షితులై జువ్వాడి నర్సింగ రావు వంద రోజులలో 15 కోట్ల రూపాయల అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది అని తెలిపారు.వీరితో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చ చంద్ర శేఖర్, %బాజ% అధ్యక్షులు కసవర్తి కళ్యాణ్. సోషల్ మీడియా కన్వీనర్ లింగంపల్లి ప్రణీత్.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజాం మరియు యూసుఫ్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి పాల్గొన్నారు.

# పంటలకు నీరిచ్చి రైతులను ఆదుకోవాలి

## - రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి- జెడ్పీ చైర్మన్ దావ వసంత

**సూర్య - కథలాపూర్**



తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ళు ఇచ్చి పంటలను,రైతులను ఆదుకోవాలని జిల్లా జెడ్పీ చైర్మన్ దావ వసంత ప్రభుత్వం ను కోరారు. ఆదివారం మండలంలోని భూషణ్ రావు పేట గ్రామంలో ఎండిన పంటలను పరిశీలించి మాట్లాడారు. ఎండిన పంటలను ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే వెళ్లి పరి శీ లించలేదని ఆరోపించారు. వరద కాలువలో నీళ్ళు లేక పంటలు ఎండిపోతు న్నాయని అన్నారు.వెంటనే పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఆనంతరం కథలాపూర్ గ్రామ శివారు లో ఉన్న వరద కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వెంట జెడ్పిటిసి నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్స్ నాగేశ్వర్ రావు, మాజీ ఎంపిపి నాంపెల్లి లింబాద్రి, మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మిట్టపెల్లి గంగారెడ్డి, ఎంపీటీసీ గంగం దేవేంద్ర- గంగారెడ్డి,కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, చెల్ల పల్లి అంజయ్య ,లోక శశీ,మాజీ సర్పంచులు కోలి నరేందర్, పాలేపు నర్సయ్య,కల్లెడ శంకర్, బత్తుల నరేష్,ఎంపీటీసీలు నల్ల గంగాధర్, ఎ జిబి మహేందర్,బాలే గంగాధర్, బద్దం మహేందర్, జెల్ల వేణు, ఎనుగు ఆదిరెడ్డి , కాల్వ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# కాలభైరవ స్వామిని దర్శించుకున్న ఎంపీ బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం మార్కండేయ నగర్ లో ఇటీవల కొలువుదీరిన శ్రీ కాలభైరవ దేవాలయాన్ని ఆదివారం రాత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ బండి సంజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ దేవాలయంలోని కాలభైరవ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో విగ్రహ దాత , బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, దేవాలయ నిర్వాహకులు, ప్రధానార్చకులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## -న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న

**సూర్య-గోదావరిఖని:**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి ్సన సమయం ఆసన్నమైందని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామం లో జరిగిన ప్రగతి శీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా కమిటీ సమావేశంలో రాజన్న పాల్గొని మాట్లాడారు. బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన పదేళ్ల కాలంలో కార్మిక, రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకవచ్చి ఖనిజ సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పజెప్పిందని ఆరోపించారు. గో సంరక్షణ పేరుతో ముస్లింల పై దాడులు చేయడం సరికాదని, నోట్ల రద్దు పేరుతో కోట్లాది సామాన్య ప్రజలను నెలల తరబడి బ్యాంకుల దగ్గర క్యూలు కట్టించిన ఘనత మోడీకే దక్కుతుందని అన్నారు. కరోనా కాలంలో 20 కోట్ల మందికి పైగా వలస కార్మికులతో చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా వలస ప్రయాణాలు చేయించారని, ప్రజలను అష్టకష్టాలకు గురి చేసిన పాపం ఊరికే పోదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి, వారి పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. పౌరసత్వ సవరణ బిల్లు (సిఏఏ), నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్.ఆర్.సీ) పేరుతో ముస్లిం మైనార్టీలకు భారతదేశంలో భద్రత లేకుండా చేశారని, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రైతు ఉద్యమాన్ని అణచి వేయాలని చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయని అన్నారు. ఈడి పేరుతో తనను వ్యతిరేకించే ప్రతిపక్షాల పై మోడీ అక్రమ కేసులు బనాయించారని సాయిబాబా, వరవరరావు వంటి అనేక ప్రజా ఉద్యమ నాయకులను నిర్బంధం చేశారని, రాజ్యాంగ వ్యవస్థలను తన ఆధీనంలో ఉంచుకుని తనకు వ్యతిరేకంగా ఉన్న వారిపై ఆ వ్యవస్థలను ఉసిగొలుపుతున్నారని ఆరోపించారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తే భారతదేశం అంధకార యుగంలోకి నెట్టి వేయబడుతుందని రాజన్న ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బిజెపి పార్టీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు పివైఎల్ జిల్లా అధ్యక్షులు కాసిపేట ధర్మేందర్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర నాయకులు ఆరుముళ్ళ తిరుపతి, న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఐ.కృష్ణ, ఈ.నరేష్, చిలుక శంకర్, బి.అశోక్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కె.జ్యోతి, పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య, డివిజన్ నాయకులు పైడిపల్లి రమేష్, సమ్మెట తిరుపతి, బి.ఆనంద్, తిర్రి బాలకృష్ణ, కోడిపుంజుల భూమేష్, కాదాస్ లింగమూర్తి, ఎం.దుర్గయ్య, కుమార్, దూలం సతీష్, పెండ్యాల జనార్ధన్, నల్లతీగల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణోదయ కళాకారులు బతుకుల రాజన్న, సిహెచ్.అబేద్నేగో, కాసర్ల మల్లేష్, బొడ్డుపెల్లి రామస్వామి, జనగామ రాజన్న ప్రత్యేక గీతాలు ఆలపించారు.




# గుడుంబా పట్టివేత

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని భూక్యారెడ్డి తండాలో దాడులు నిర్వహించి నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు కోనరావుపేట ఎస్సై ఆంజ నేయులు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం భూక్యా రెడ్డి తండా లో భూక్య రాజుకు చెందిన గుడుంబా స్థావరం పై దాడులు జరిపి 10 లీటర్ల గుడుంబా,50 లీటర్ల గుడుంబా తయారీ ముడి సరుకును స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా విక్రయదారుడు భూక్య రాజు పై కేస్ నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.వీరి వెంట కానిస్టేబుల్ జగన్ తదితరులు ఉన్నారు.

## సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలి

### -జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదు లపై వంద నిమిషాలలో సంబ ంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేట ప్పుడు, అప్లోడ్ చేసే సమ యంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమో దు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వే షపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, అదే విధంగా 1950 టోల్ ఫ్రీ నంబ ర్ ద్వారా ఫిర్యాదులు చేయ వచ్చు ని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాల యంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదుల పై పర్యవేక్షణ చేయడం జరుగు తున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యం గా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఈ ప్రకటనలో తెలిపారు.



## వారం లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం.

### - రైతుల సహకారంతోనే సొసైటీ అభివృద్ధి - కొలనూర్ ప్యాక్స్ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు

**సూర్య కోనరావుపేట**

వారం లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని కొలనూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సంకినేని రాంమోహన్ రావు అన్నారు.ఆదివారం కోనరావుపేట మండలం కొలనూర్ లో ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభలో సహకార సంఘం ఆదాయ,వ్యయాలను సీఈఓ గాజుల రాజేశం చదివి వినిపించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఋణాలు తీసుకున్న రైతులు సకాలంలో రెన్యూవల్ చేసుకొని సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. త్వరగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. వేసవి కాలం దృష్ట్యా రైతులకు కొన ుగోలు కేంద్ర ల్లో ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడా లని రైతులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలో కొను గోలు కేంద్రం ప్రారంభిస్తామన్నారు. సొసైటీలో కొత్త సభ్యత్వాలను ఇప్పించాలని కోరగా, జిల్లా సహకార అధికారితో మాట్లాడి అనుమతి తీసు కుని ఇప్పించేలా చూస్తానని చైర్మన్ తెలి పారు. ధా న్యం కొనుగోళ్లలో మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకో వాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ ంలో పాక్స్ వైస్ చైర్మన్ కాశవేణి మహేష్, ఎంపీటీసీ ప్రవీణ్,డైరెక్టర్లు నాగిరెడ్డి, సత్యనారా యణ రావు,శ్రీనివాస్ గౌడ్, సాయి కుమార్, రామ ులు, అంజయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ రాకతో తెలంగాణ అంధకారం

### -నీరు లేక ఎండిన పంటపొలాలు - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

### -పెద్దపల్లిలో 36 గంటల రైతు నిరసన దీక్ష

**సూర్య-పెద్దపల్లి రూరల్**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పంట పొలాలకు సాగునీరు అందక, కరెంట్ కోతలతో తెలంగాణ రాష్ట్రం అంధకారం అయ్యిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో సాగు నీరు అందక ఎండుతున్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో 36 గంటల పాటు మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ చేస్తున్న నిరసన దీక్ష ముగింపు సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రులు మాట్లాడుతూ రైతులకు సాగు నీరందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయాయని అన్నారు. ఎండిన పంటలను చూసి రైతులు కంట కన్నీరు పెడుతున్నా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించట్లేదా.. అని నిలదీశారు. తక్షణమే పంటలకు సాగు నీరందించాలని, ఎండిన పంటలకు ఎకరాకు రూ. 25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలం అయిందని ఒక్క పిల్లర్ కుంగి పోవడంతో రాద్ధాంతం చేసి రైతుల పంట పొలాలు ఎండబెట్టారని దుయ్యబట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ప్రతి నియోజకవర్గంలో వాగులపై చెక్ డ్యాములు నిర్మించి రైతుల పంట పొలాలకు సాగునీరు అందించామని తెలిపారు. దీనితో ఒక ఎకరా కూడా ఎండిపోయిన దాఖలాలు లేవు అన్నారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచిన రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ అమలు చేయడంలో విఫలమైందని ఎద్దేవా చేశారు. రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ దీక్షలో జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ , పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్ మున్సిపల్ కౌన్సిలర్లు కార్యకర్తలు, రైతుల తోపాటు పలువురు పాల్గొన్నారు.





## ఎల్‌వోసి మంజూరు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన పొన్నం ఎల్లవ్వ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నది. ఈవిషయం బాధితురాలి కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో గుండె ఆపరేషన్ కోసం రూ.2.75 లక్షల ఎల్‌వోసి మంజూరు చేయించారు. నిరుపేదలమైన మాకు గుండె ఆపరేషన్ కోసం 2.75 లక్షల ఎల్‌ఓసి విప్ మంజూరు చేశారని ఆది శ్రీనివాస్ మేలు మర్చిపోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.గ్రామస్తులు విప్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడి గా వెలిశాల రవి ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం ధర్మారం విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ అధ్యక్షుడిగా వెలిశాల రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకం తో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.





## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో మజీద్ ఆవరణలో ఆదివారం ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉదయం నుండి ఉపవాస దీక్షలో చేసి సూర్యాస్తమయం తర్వాత ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొనడం ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. వారికి పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత - మనోహర్ నాయకులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాడిశెట్టి అభిలాష్, గండి నారాయణ, ఎర్రం గంగ నర్సయ్య, సూర యాదయ్య, గంధం మనోజ్, తర్రె లింగం, ఎర్రం రాజలింగం, తో పాటు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా శనివారం తో ముగిసాయి. మండలంలోనీ గర్రేపల్లి గ్రామంలోని టీఎస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్ లో 189 మంది విద్యార్థులు, మోడల్ స్కూల్ లో 166 మంది విద్యార్థులు, సుల్తానాబాద్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 189 మంది విద్యార్థులు అలాగే సుల్తానాబాద్ పట్టణంలోని సెయింట్ మేరీస్ ప్రైవేట్ స్కూల్ లో 279 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యారని ఇంచార్జి మండల విద్యాధికారి సురేందర్ తెలిపారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఎంతో ఉత్సాహంగా హాజరైనారు. సుల్తానాబాద్ ఎస్సై సిహెచ్. శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో వివిధ పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అన్నదాతలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం

## - ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దు -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య రామడుగు / కరీంనగర్ ప్రతినిధి**

చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి రైతును కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని.. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.గాయత్రి పంపు హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల చేయడానికి సాంకేతిక సమస్య అడ్డు వచ్చింది..గత ప్రభుత్వం కరెంటు బిల్లు చెల్లించకపోవడంతో విద్యుత్ శాఖ కరెంటు కనెక్షన్ తొలగించారు.. రైతు సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి కరెంటు సమస్యను పరిష్కరించాం అని అన్నారు.గాయత్రి పంప్ హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల చేయించాము.చివరి మడి వరకు సాగునీరు అందజేయడానికి కృత నిశ్చయంతో ఉన్నాం అని అన్నారు.గతంలో పంటలకు సాగునీరు అందక నష్టం వచ్చిందని, నష్టపరిహారం చెల్లించాలని రైతులు అడిగితే వాళ్ల వాన పడి నష్టం వచ్చిందనుకోవాలని రైతులను హేళన చేసిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు ధర్నా చేసే నైతిక హక్కు లేదు అని అన్నారు. గత ఏడాది భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోతే, స్వయంగా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రామడుగు మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఇక రాకు 10 వేల రూపాయల నష్టపరిహారాన్ని ప్రకటించాడు. చొప్పదండి నియోజకవర్గం లోని రైతులకు నష్టపరిహారాన్ని ఇప్పించలేని చేతగాని దద్దమ్మ మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అని అన్నారు. గాయత్రి పంపు హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గార్లకు చొప్పదండి నియోజకవర్గం రైతాంగం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు.



# పెండ్లి పత్రిక పైన మోడీ, సంజయ్ ఫోటో

## - ఓటెయ్యాలని కోరుతున్న పెండ్లి కొడుకు

**సూర్య కొడిమ్యాల**



పీఎం మోడీ పైన ఉన్న అభిమానాన్ని నిరూపించు కున్నాడు ఆ యువకుడు. అతని పెండ్లి పత్రిక పైన మోడీ,బండి సంజయ్ ల ఫోటోలను పత్రిక పైన ముద్రించి ఓటు వేయాలని బంధువులను కోరుతున్నాడు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన కాశీరాం యాదవ్ వచ్చేనెల నాలుగోవ తేది రోజు కోమురంభీం జిల్లా కాగజ్ నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన ప్రత్యూషతో వివాహం జరగనుంది కాగా మొదటి నుండి కాశీరాం యాదవ్ మోదీ బండి సంజయ్ లా అభిమాని కావడంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి మరోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ని కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ కుమార్ ను గెలిపించాలని బంధువులను స్నేహితులను కోరుతూ తన పెళ్లి పత్రిక పైన మోడీ సంజయ్ ల ఫోటోలను ముద్రించాడు. స్థానికులు వెరైటీగా ఉన్న పెళ్లి పత్రికను స్వీకరిస్తూ కాశీ రాం యాదవ్ కు మోడీ పైన ఉన్న అభిమానానికి ఆశ్చర్యపోతున్నారు.



# రాజకీయాలకతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**

వేములవాడ నియోజకవర్గాన్ని రాజకీయాలకతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం కోనరావుపేట మండలంలోని రామన్నపేట లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ..... గత పది ఏండ్ల నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వ ఏర్పాటు కు తోడ్పాటు అందించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పాలకులు ఎమ్మెల్యే పదవిని తమ హోదాకు శిక్షణగా వాడుకున్నారు తప్ప ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి తెలంగాణ ప్రజల నెత్తిన భారం మోపారన్నారు. కోనరావుపేట మండల పరిధిలోని రామన్నపేట లింకు రోడ్ల నిర్మాణాలు, బ్రిడ్జిల నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని ఖచ్చితంగా నెరవేరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, ప్యాక్స్ డైరెక్టర్ నాగిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి తాళ్ళపల్లి ప్రభాకర్, నాయకులు బొర్ర రవీందర్,వినయ్ గౌడ్,ఎర్ర దేవరాజ్ , లచ్చిరెడ్డి,వెంకన్న గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కిసాన్‌నగర్‌లోని మున్నూరు కాపు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పోచమ్మ తల్లి బోనాలు మున్నూరుకాపు బంధువులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులుగా జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి మాజీ కార్పొరేటర్ నల్వాల రవీందర్, స్థానిక కార్పొరేటర్ నక్క పద్మ కృష్ణ ,మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్, కిసాన్ నగర్ మున్నూరు కాపు అభి దయ సంగం అధ్యక్షులు కొట్టే మహేష్, ఉప ఉద్యక్షులు ఆకుల నాగరాజు,ప్రధాన కార్యదర్శి చిట్టి బాబు,కార్యదర్శి ఆకుల నరేష్,కోశాధికారి ఆకుల రాజు, ఆకుల శ్రీనివాస్, ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షా కేంద్రాల వద్ద షి టీమ్స్ డెకాయ్ ఆపరేషన్

## -విద్యార్థినులను వేదిస్తున్న 22 మంది ఆకతాయిల పట్టివేత

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థినులను వేదిస్తున్న 22 మంది ఆకతాయిలను షి టీమ్స్ డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు మహిళలు, విద్యార్థినులను వేధింపులకు గురి చేస్తే కఠినంగా వ్యవహరిస్తామంటూ ఇదివరకే పలు అవగాహన కార్యక్రమాలతో పాటు హెచ్చరికలు జారీ చేసిన విషయం విధితమే. ఇందులో భాగంగా బస్ స్టాప్ లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో పోలీసులు తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారు. మహిళలను, విద్యార్థినులను వెంబడిస్తూ వేధించే పోకిరీల





చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరిచేందుకు షీ టీం బృందాలు సిద్ధంగా ఉన్నాయి. పట్టుకున్న ఆకతాయిల వద్ద నుండి 10 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకుని వారిపై వివిధ పోలీస్ స్టేషన్ లలో 13 మంది మేజర్ ల పై కేసులు నమోదు చేయగా, పట్టుకున్న వారిలో 9 మంది మైనర్లు ఉండగా వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించి పంపించారు. ఎవరైన విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురైతే వెంటనే డయల్ 100, రామగుండం షీ టీం నెంబర్ 6303923700 కు ఫోన్ లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇస్తే వెంటనే షీ టీం పోలీసులు అక్కడికి చేరుకుంటారని సంబంధిత పోలీసు అధికారి తెలిపారు.

## కేసిఆర్ పాలనలో కోనసీమ...

# కాంగ్రెస్ పాలనలో కరువు సీమ...

## - కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది - మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**

కేసిఆర్ పాలనలో కోనసీమగా కాంగ్రెస్ పాలన లో కరువు సీమగా మారిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్అన్నారు. ఆదివారం గంగాధర మండలం కురిక్యాల వరద కాలువ వద్ద 500 మంది రైతులు, ప్రజాప్రతి నిధులు లతో కలిసి రాస్తారోక నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది అన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వమని చెప్పి రైతులను ఆగం చేస్తున్నదన్నారుకాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎల్లంపల్లి నుంచివరద కాలువకు నీటినివిడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలి డిమాండ్ చేశారు. రైతుల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టుల పోలీస్ స్టేషన్ కు తరలింపు చేసూడఅక్రమ అరెస్టులు చెరసాలలు మాకు కొత్తేం కాద న్నారు రైతుల పంట పొలాలకు నీళ్లు ఇప్పించని మేడిపల్లి సత్యం అసమర్థతకు నిదర్శనం వెంటనే రాజీనామా చేయాలి డిమాండ్ చేశారు.కెసిఆర్ 10 ఏండ్ల పాలనలో వరద కాలువ జీవనదిల పారిం దన్నారు.కొన్ని వేల ఎకరాలు సాగులోకి వచ్చేవి మళ్లీ కాంగ్రెస్ వచ్చింది. కష్టాలను





కరువులు తెచ్చిందిగత ఏళ్ల ఏళ్ల కింద కాంగ్రెస్ పాలనలో వరద కలలో చుక్కనీరు లేకుండేది అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న పంటపొలాలకు సాగునీరు అందించకుండా రైతుల కళ్ళల్లో కన్నీటిని చూస్తున్నారు 1 ఎకరం పంట పొలంకూడా ఎండిపోకుండా ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి.ఎండిపోయిన పంటలకు రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల పంట నష్టపరి హారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే దున్నపోతు మీద వర్షం పడ్డట్టు రైతుల గోస చేవినపడటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మైమరిపించిన మధుర జ్ఞాపకాలు

**- ఉత్సహాంగా పూర్వ విద్యార్థుల సమ్మేళం 30ఏండ్ల తరువాత కలుసుకున్న విద్యార్థులు**

**సూర్య, జూలపల్లి.**

వారంతా 1993-94వ సంవత్సరంలో పదవ తరగతి చదివారు. ఎక్కడెక్కడో స్థిర పడ్డారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుంటే.. మరికొందరు సొంతంగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇంకొందరు స్వశక్తితో కష్టపడుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరంతా 30 ఏండ్ల తర్వాత ఒక్కచోటుకు చేరారు. ఈ అపురూప ఘట్టానికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికగా మారింది. హైస్కూల్లో 1993-94వ సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు ఆనాడు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులతో పాటు, ఆ పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు దాదాపు 90 మంది హాజరయ్యారు. ఆ బ్యాచ్ కు చెందిన 13మంది వివిధ కారణాలతో మృతి చెందితే వారికి ఘనంగా నివాళులు అర్పించారు. మౌనం పాటించారు. భౌతికంగా చనిపోయిన మిత్రులు తమ మధ్య లేకున్నా వారి స్మృతులు తమతోనే ఉన్నాయన్నారు.ఆనాటి తీపి గురుతులను నెమరు వేసుకుంటూ నిన్నటివరకు పెద్దతరహాగా ఉన్న వీరు ఒక్కసారిగా చిన్నపిల్లల అయ్యారు. బట్ట బుర్రలు, బాన పొట్టలు, బోడి గుండులు వేసుకుంటూ వచ్చేసారు నాటి మగ ధీరులు..! బారెడు జడ మూరెడు అయినా వయసు పైబడి వన్నెతగ్గినా వాడి తగ్గకుండా విచ్చేసారు ఆనాటి, నారీమణులు..! పూర్వ విద్యార్థుల కలయిక అనగానే ఎగురుకుంటూ..!



ఏదో లోకాల్లో తేలిపోతూ..! ఒరేయ్, తురేయ్,వాడు,వీడు,ఏమే,ఒసే అనుకుంటూ, కలబడుతూ..!కౌగలించుకుంటూ..! జ్ఞాపకాల పుస్తకాల పేజీలను గబగబా తడిమేసుకుంటూ.. చదువుకున్న రోజులను గుర్తుకొస్తున్నాయంటూ పాటలు పాడుతూ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. ఆనాటి స్నేహితులు చెప్పుకున్న ఆనాటి ఊసులు.. మదిలో సిరి మువ్వల సవ్వడులై గిలిగింతలు పెట్టించాయి. అలాగే అప్పటి ముచ్చట్లు నవ్వుల పువ్వులు పూయించాయి. మరిచిపోయిన జ్ఞాపకాల దొంతరలు మదినిండా సంతోషాన్ని నింపాయి. ఆప్యాయంగా పిలుచుకునే పిలుపులు మనసు పొరల్లో దాగిన ప్రేమ గాఢతను బయటకు వెదజల్లాయి. గురువులు చేత తిన్న తిట్లు చిన్నచిన్న దెబ్బలు తలుసుకుంటూ వారంతా మా భవిష్యత్తంతా మీరిచ్చిందే కదా మాస్టారూ అంటూ ఆ నాటి గురువులకు పాదాభివందనాలు చేసుకున్నారు.

గురువులందరినీ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. మెమంటోలను బహూకరించారు. ఈ సందర్భంగా హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 30 సంవత్సరాల క్రితం పాఠాలు చెప్పిన తమను గుర్తుంచుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన పూర్వ విద్యార్థులను కొనియాడారు. రిటైర్మెంట్ అయి వివిధ ప్రాంతాల్లో స్థిర పడ్డా తమను ఇక్కడికి తీసుకురావడం ఆనందాన్ని కలిగించిందని, విద్యార్థుల ప్రేమకు చాలా సంతోష పడుతున్నామని వెల్లడించారు. తాము పాఠాలు చెప్పిన విద్యార్థుల్లో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులుగా, ఇంకొంత మంది వివిధ రంగాల్లో స్థిర పడటం గొప్ప విషయమన్నారు. పాత మిత్రులందరినీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. స్వశక్తితో తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేసినా గురువులందరికీ ధన్యవాదాలు తెలిపారు. డబ్బు కంటే కూడా స్నేహం శాశ్వతమని.. ఆ స్నేహానికి మన కలయికే నిదర్శనమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రఘురాంరెడ్డి,రాంరెడ్డి, మోహన్ రెడ్డి, రాంకిషన్ రావు, దశరథ రెడ్డి,సరస్వతి,నాటి పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు దేవనపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### బాల్య మిత్రుల స్నేహబంధం మధురమైనది



బాల్య మిత్రుల స్నేహబంధం మధురమైనదని 30 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలిసేందుకు కేవలం వారం రోజులు మాత్రమే కష్టపడ్డామని, వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ అందరినీ ఒక్కచోటుకు చేర్చడానికి తీవ్రంగా శ్రమించామన్నారు. కష్ట పడితే ఫలితం దక్కుతుందనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనమని, సంఘటిత కృషితో 1993-94 బ్యాచ్ విద్యార్థుల్లో 80 శాతం మంది హాజరుకావడం గొప్ప విషయం

**పూర్వ విద్యార్థి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, నూతి మల్లయ్య.**

### విలువలతో కూడిన విద్యను అందించాం



విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేశామని, ఆ విలువలను కాపాడే బాధ్యత శిష్యులందరిపై ఉంది.పూర్వ విద్యార్థుల కలయిక కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా ప్రజాహిత కార్యక్రమాలకు ఒకరికొకరు సహకరించుకునే విధంగా చేయూత నివ్వాలి.సమాజం కొరకు తమ వంతు సహాయాన్ని అందించాలి. తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలకు చేరడం సంతోషం కలిగింది

**ఉమ్మెత్తల రఘురాంరెడ్డి విశ్రాంత(పూర్వ) ఉపాధ్యాయులు.**

### విద్యతో పాటు క్రమశిక్షణ నేర్పిన గురువులే నా ఉన్నత స్థితికి మూలం.



విద్యతోపాటు క్రమశిక్షణ నేర్పిన గురువులు, క్రమశిక్షణ సం స్కారం నేర్పించిన నా తల్లి తండ్రుల ఆశీర్వాదం వల్లనే నేను క్రమశిక్షణతో పట్టు దల తో పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఎదగడానికి దోహద పడింది. ప్రభు త్వ పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉపాధ్యా యులు అందించిన నాణ్యమైన విద్యతోనే ఉద్యోగం సాధిం చినట్లు నేను ఎన్నో పాఠశాలల్లో కళాశాలలో అనేక వేదికలపై ఇదే విషయాన్ని విద్యార్థులకు అవ గాహన కల్పించాను.

**దేవనపల్లి రమణమూర్తి నాటి పూర్వ విద్యార్థి**
**నేటి నర్సంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్**

# ఏప్రిల్ 5న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కెసిఆర్ పర్యటన

**- కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండిన పంటలను పరిశీలించి రైతుకు బాసటగా నిలిచేందుకు ఏప్రిల్ 5న బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కరీంనగర్ పర్యటనకు రానున్నారని కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు.. ఆదివారం కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ నివాసంలో కెసిఆర్ పర్యటన ఏర్పట్లలో భాగంగా అభ్యర్థి వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పలువురు నాయకులతో ఎమ్మెల్యే గంగుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతు అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కెసిఆర్ పొలంబాట పట్టారని . ఇందులో భాగంగా ఏప్రిల్ 05 న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకొనున్నారని ..ఎండిపోయిన పంటలను పరిశీలించి .. పొలాల వద్ద రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారని . అన్నదాతలకు ధైర్యాన్నిచ్చి భరోసా కల్పించనున్నారని వెల్లడించారు .ఇందులో భాగంగానేరుగా కరీంనగర్ నియోజకవర్గం లోని మొగ్దుంపూర్ గ్రామంలో ఎండిపోయిన పొలాలను పరిశీలించి, రైతుల సమస్యలు తెలుసుకుంటారని అనంతరం చొప్పదండి, వేములవాడ నియోజకవర్గాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి.. సిరిసిల్ల పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహిస్తారని



వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ , జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు , గెల్లు శ్రీనివాస్ యాదవ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ,గడ్డం చుక్కారెడ్డి ,ధ్యావ మధుసూదన్ రెడ్డి, శ్రీనాథ్ గౌడ్ ,అజిత్ రావు ,సిద్ధం వేణు, జక్కుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్పల్లి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం

**- ఒకరి మృతి**

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండల కేంద్రం లో ఆటోను వెనక నుండి ద్విచక్ర వాహనం ఢీకొనగా మహిళ మృతి, చెందింది. మరొకరికి గాయాలు అయ్యాయి. మృతురాలు వేములవాడ మండలం మరుపాక గ్రామానికి చెందిన భరతవగా గుర్తింపు..

## విలేకరులమని చెప్పి డబ్బులు వసూళ్లకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

**- సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య తంగాలపల్లి**



విలేకరులమని చెప్పి లారీని అడ్డగించి లారీ ఓనర్ ను భయపెట్టి 20,000/- రూపాయలు వసూలు చేసిన ఐదుగురు వ్యక్తులపైన తంగాలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ ఆదివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ. తేదీ 30-03-2024 రోజున వేములవాడలోని వరలక్ష్మి రైస్ మిల్ నుండి 600 వడ్ల బస్తాలను తీసుకుని సిద్దిపేటకు వెళుతున్న లారీని జిల్లేల వరకు వెంబడించి,లారీని అడ్డగించి డ్రైవర్ ద్వారా ఓనర్ వివరాలు తెలుసుకొని ఓనర్ కు ఫోన్ చేసి డబ్బులు ఇవ్వాలని లేనిచో సంబంధిత అధికారులకు చెప్పి వడ్లపై కేసు నమోదు చేపిస్తామని బెదిరించగా వేములవాడలో ఉన్న రైస్ మిల్లు యజమాని జిల్లెలకు రాగా అక్కడ ఉన్న ఐదుగురు వ్యక్తులు పొన్నం. చంద్రమౌళి, దూస.రాజేందర్, చౌటపల్లి.వెంకటేష్,అవునూరి.ప్రశాంత్,నరేష్ లను కలవగా అట్టి వ్యక్తులు మేము విలేకరులమని చెప్పి ఇట్టి లారీ అక్రమంగా పోతుందని మాకు డబ్బులు ఇవ్వాలని లేనిచో పై అధికారులకు చెప్తామని భయపెట్టగా రాత్రి సమయం కావడంతో భయానికి గురైన రైస్ మిల్ యజమాని వద్ద నుండి 20వేల రూపాయలు పైన తెలిపిన ఐదుగురు వ్యక్తులు తీసుకున్నారని బాధితుడు తంగాలపల్లి పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐపీఎస్ అధికారి రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నేరానికి పాల్పడిన వ్యక్తులు పరారి లో ఉండగా ఒక విలేకరి చంద్రమౌళిని అరెస్టు చేసి అతని వద్ద నుండి రాత్రి బలవంతంగా తీసుకున్న 20,000/- రూపాయ లు,ఒక హెూండా యాక్టివా ద్విచక్ర వాహనం,సెల్ ఫోను స్వాధీన పరచుకోవడం జరిగిందని, నేరానికి పాల్పడిన వారిలో చంద్రమౌళిని ఈరోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని,పరారీలో ఉన్న మిగిలిన నిందుతులను కూడా అరెస్ట్ చేస్తామని ఆయన చెప్పారు.ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారి వివరాలను ఫోన్ నెంబర్ 87126 56370కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా గోస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మట్టేల తిరుపతిలను ఆదివారం ఎమ్మెఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఐఎఫ్ గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, అధ్యక్షుడు ఆడెపు సురేందర్, ప్రధాన కార్యదర్శి రొంటాల సుమన్, సీనియర్ జర్నలిస్ట్ కేసరి మధుకర్ రావు, గోస్కుల లింగయ్య, మట్టేడ ప్రకాష్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, వేల్పుల ప్రభాకర్, కనకం వెంకటస్వామి, బత్తుల రాజలింగం, బొడ్డు ఐలయ్య, ఎర్ర రాజు, వేల్పుల ప్రభాకర్, గడప రాజు, దాట్ల ప్రభాకర్, మేకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 1980 - 81 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- అప్పటి పాఠశాల పూర్వ విద్యార్థి... ఇప్పుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు..**

**సూర్య, జమ్మికుంట రూరల్**

1980 - 81 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 1980 - 81 బ్యాచ్ పదవ తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనంలో అదే బ్యాచ్ పూర్వ విద్యార్థి ప్రస్తుతం అదే ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోరపల్లి ప్రధానోపాధ్యాయుడుగా మిడిదొడ్డి సమ్మయ్య విధులు నిర్వహిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో ఏఎస్ఐ విజేందర్ రావు, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రాజ గోపాల్, కార్యక్రమ నిర్వాహకుడు, పూర్వ విద్యార్థి టంగుటూరి రాజయ్య తో పాటు పూర్వ విద్యార్థులు సతి సమేతంగా పాల్గొని ఒకరినొకరు ఆత్మీయత పంచుకొని ఆనాటి గురువులు కృష్ణమూర్తి, రాజిరెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.